ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
మంగళవారం 31 మార్చి 2020

# డిజిటల్ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

## జేఎన్టీయూకే ఉప కులపతి రామలింగరాజు

జేఎన్టీయూకే, మార్చి 30: డిజిటల్ మెటీరియల్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా జేఎన్టీయూకే, క్యాంపస్ కళాశాలలు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ చర్యలు తీసుకోవాలని ఉపకులపతి ఎం.రామలింగరాజు సూచించారు. లాక్‌డౌన్ అమలులో ఉన్న నేపథ్యంలో వర్సిటీ సమావేశ హాల్లో సోమవారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీ పరిధిలో అకడమిక్ క్యాలెండర్ షెడ్యూల్స్, ఆఖరి సంవత్సరం పరీక్షల నిర్వహణ నిమిత్తం డైరెక్టర్స్‌తో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఏప్రిల్ 7వ తేదీ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై తిరిగి సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్వీడన్‌లోని బీటీహెచ్ విశ్వవిద్యాలయ అధికారులు, జేఎన్టీయూకే విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సంప్రదించి విద్యార్థుల యోగ క్షేమాలను తెలుసుకున్నారు. సమావేశంలో రెక్టార్ జీవీఆర్ ప్రసాదరాజు, రిజిస్ట్రార్ సీహెచ్ సత్యనారాయణ, డీఏపీ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ బి.బాలకృష్ణ, సీఈ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కరోనా కారణంగా స్వీడన్‌లోని బీటీహెచ్‌లో ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్న 77 మంది జేఎన్టీయూకే విద్యార్థుల రక్షణ, ఆరోగ్య పరిస్థితులపై వీసీ రామలింగరాజు వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. విద్యార్థులతో వర్సిటీ విదేశీ విశ్వవిద్యాలయ సంబంధాల డైరెక్టర్ సీహెచ్ సాయిబాబు, ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడారు. మార్చి 18 నుంచి కరోనాకు సంబంధించి బీటీహెచ్‌లో అన్ని నివారణ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భారతదేశంలో పరిస్థితులు చక్కబడిన తర్వాత విద్యార్థుల కోరిక మేరకు వారిని స్వదేశానికి పంపించి జేఎన్టీయూకేలోనే పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.


మాట్లాడుతున్న వీసీ రామలింగరాజు